nipuna
Every Wednesday Free Supplement
05.
2 అక్టోబర్ 2024
పేజీలు 8

**ఐరా**

135 ఫ్లాష్ కార్డులను అవలీలగా గుర్తిస్తున్న 5 నెలల చిన్నారి మారిశెట్టి ఐరా పేరు నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో జూలై 7న చేర్చారు. తెలంగాణలోని జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం సిరికొండకు చెందిన మారిశెట్టి మహేందర్, మౌనిక తమ కూతురు ఐరాకు వివిధ రకాల వస్తువులు, బొమ్మలను గుర్తుపట్టేలా అవగాహన కల్పించారు. దీంతో ఐరా సుమారు 135 రకాల విభిన్న ఫ్లాష్ కార్డులను గుర్తుపట్టింది. గతంలో నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్న ఓ ఐదు నెలల చిన్నారి 120 ఫ్లాష్ కార్డులు మాత్రమే గుర్తుపట్టినట్లు సంస్థ పేర్కొంది.

# జమిలి ఎన్నికలు సాధ్యమా? జటిలమా?

**గ్రూప్-1 ప్రత్యేకం**
**జనరల్ ఎస్సే**

- పార్లమెంట్ మొదలు పంచాయతీ వరకు దేశంలో జరిగే అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని సిఫారసు చేస్తూ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సమర్పించిన నివేదికను కేంద్ర క్యాబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో దేశ వ్యాప్తంగా విస్తృతంగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో జమిలి ఎన్నికల దశ, దిశ, సాధ్యాసాధ్యాలు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి.
- 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' సూత్రం ఆధారంగా దేశంలో అన్ని స్థాయిల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి, ప్రజలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఒకవైపు చర్చ జరుగుతుండగా, జాతీయ స్థాయి ఎజెండాతో పంచాయతీ స్థానిక సంస్థల ఎజెండాను పోల్చడం సరికాదన్న వాదన కూడా వెలుగులోకి వస్తుంది. 1951 నుంచి 1967 వరకు దేశంలో జమిలి ఎన్నికలు జరిగాయి. తర్వాత వివిధ కారణాల వల్ల వివిధ రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు అర్ధంతరంగా కూలిపోయి మధ్యంతర ఎన్నికలు జరగడంతో జమిలి ఎన్నికలు కనుమరుగై పార్లమెంట్ ఎన్నికలు, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు వాటి కాలపరిమితిని బట్టి వేర్వేరు సమయాల్లో జరగడం మొదలై నేటికి ఇదే పద్ధతి కొనసాగుతుంది. ఇలాంటి సందర్భాల్లో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే రాబోయే లోక్‌సభ ఎన్నికల సమయం నాటికి (2029), కొన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితిని పెంచడమో లేదా మరికొన్నింటి కాలపరిమితిని తగ్గించడమో చేయాలి. అంతేగాకుండా లోక్‌సభ ముందస్తు ఎన్నికలకు వెళ్లినా ఈ మార్పులు తప్పవు. ఇందుకు భారత రాజ్యాంగాన్ని సవరించాలి.
- జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియను సరళతరం చేయాలంటే ముందుగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయడంతో పాటు ప్రధానంగా ఆరు రాజ్యాంగ సవరణలు చేయాలి.

1) లోక్‌సభ రాజ్యసభల కాలపరిమితికి సంబంధించిన రాజ్యాంగ నిబంధన 83
2) రాష్ట్రాల శాసనసభల కాలపరిమితికి సంబంధించిన రాజ్యాంగ నిబంధన 172(1)
3) ఎమర్జెన్సీ సమయంలో పార్లమెంట్ కాల పరిమితిని సంవత్సరానికి మించకుండా పార్లమెంట్ చట్టం ద్వారా వీలు కల్పించే రాజ్యాంగ నిబంధన 83(2)
4) కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్రపతికి లోక్‌సభను రద్దు చేసే అధికారాన్ని కల్పించిన రాజ్యాంగ నిబంధన 85(2). అదేవిధంగా గవర్నర్‌కు రాష్ట్ర శాసనసభను రద్దు చేసే అధికారాన్ని కల్పించిన రాజ్యాంగ నిబంధన 174(2)(బి)
5) రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించడానికి సంబంధించిన రాజ్యాంగ నిబంధన 356
6) ఎన్నికల కమిషన్ అధికారాలకు సంబంధించిన రాజ్యాంగ నిబంధన 324

- దేశంలో కొనసాగుతున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగంగా సమాఖ్య వ్యవస్థ కూడా ఉన్నందున రాజ్యాంగ సవరణలను పార్లమెంట్ 2/3 మెజారిటీతో ఆమోదించాలి. అంతేకాకుండా దేశంలోని సగం రాష్ట్రాల ఆమోదం కూడా ఈ రాజ్యాంగ సవరణలకు అనివార్యం అయినందున జమిలి ఎన్నికలను అన్ని రాష్ట్రాలు స్వాగతిస్తాయా అనే ప్రశ్న తలెత్తుతుంది.
- జమిలి ఎన్నికల నిర్వహణ ఆచరణలోకి రావాలంటే రాజ్యాంగాన్ని విధిగా సవరించాల్సిన అవసరమున్నదని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ స్పష్టంగా పేర్కొంది. రాజ్యాంగాన్ని సవరించి కొత్తగా రాజ్యాంగ నిబంధన 82(ఎ), 83(3), 83(4), 172(3), 172(4), 324(ఎ), 325(2), 325(3)లను రాజ్యాంగంలో చేర్చడం తప్పనిసరి. ఈ కొత్త నిబంధనలు లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల కాలపరిమితి తేదీ సమానమయ్యే విధంగా నిర్దేశిస్తాయి. ఒకవేళ 2024, డిసెంబర్‌లో జమిలి ఎన్నికలకు సంబంధించిన రాజ్యాంగ సవరణలను పార్లమెంట్ ఆమోదిస్తే జమిలి ఎన్నికలు 2029లో జరగాలి. ఈ మధ్య కాలంలో అంటే 2025, 2026, 2027, 2028 సంవత్సరాల్లో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల (24 రాష్ట్రాల శాసనసభలు) అనంతరం వాటి కాలపరిమితి 4 నుంచి 1 సంవత్సరానికి తగ్గిపోతుంది (5 సంవత్సరాలకు బదులుగా) ఇలాంటి సందర్భాన్ని ఈ రాష్ట్రాలు ఎంతవరకు అంగీకరిస్తాయన్న ప్రశ్న తలెత్తుతుంది.
- కొన్ని సందర్భాల్లో సరైన మెజారిటీ లేని కారణంగా అవిశ్వాస తీర్మానం నెగ్గిన పరిస్థితుల్లో ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి రాజీనామా చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లిన సందర్భాల్లో ఐదు సంవత్సరాల కాలపరిమితిలో మిగిలిన కాలానికి కొత్త లోక్‌సభ, శాసనసభలను ఎన్నుకునేందుకు మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పని కావచ్చు.

**కోవింద్ కమిటీ నివేదికలోని ముఖ్యాంశాలు**

1) మొదటి దశలో లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు జమిలి ఎన్నికలను నిర్వహించాలి.
2) రెండో దశలో అర్బన్ లోకల్ బాడీస్, పంచాయతీరాజ్ సంస్థలకు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగిన వంద రోజుల తర్వాత ఎన్నికలు నిర్వహించాలి.
3) జమిలి ఎన్నికల కోసం లోక్‌సభ తొలిసారి సమావేశమైన తేదీని అపాయింటెడ్ డేగా రాష్ట్రపతి గుర్తిస్తారు.
4) అపాయింటెడ్ డే ఆధారంగా రాష్ట్ర శాసనసభల కాలపరిమితిని గుర్తించాలి.
5) లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఐదు సంవత్సరాల్లో మిగిలిన కాలానికే ఆ సభ కొనసాగేలా చూడాలి.
6) రాష్ట్ర శాసనసభలు రద్దయినా లోక్‌సభ పదవీ కాలంతో పాటు మిగిలిన కాలానికే అవి కొనసాగాలి.
7) హంగ్ సభలు ఏర్పాటైనప్పుడు గాని, అవిశ్వాస తీర్మానాలప్పుడు గాని లోక్‌సభకు కొత్తగా ఎన్నికలు నిర్వహించాలి.
8) జమిలి ఎన్నికల కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక న్యాయ రక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.
9) రాష్ట్ర ఎన్నికల కమిషన్స్‌తో సమన్వయం చేసుకుంటూ



కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల ఫొటో గుర్తింపు కార్డును జారీ చేయాలి.

10) ఎన్నికల సామగ్రి, ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, పోలింగ్ సిబ్బందిని సమకూర్చుకోవడంపై ఎన్నికల కమిషన్ ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి.

- లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలను (జమిలి ఎన్నికలు) నిర్వహించడం వల్ల సమయం, ఎన్నికల వ్యయం, శ్రమ తగ్గడమే కాకుండా పాలనలో అంతరాయాన్ని నివారించవచ్చు. అయితే జమిలి ఎన్నికల నిర్వహణ కోసం రాజ్యాంగాన్ని సవరించాలి. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి.
- లోక్‌సభ, శాసనసభలకు పోలింగ్ కేంద్రాలు దాదాపు ఒకటే ఉంటాయి. అదేవిధంగా ఓటర్ల జాబితా కూడా ఒకటే ఉంటుంది. కాబట్టి ఒకేసారి లోక్‌సభకు ఏర్పాటు చేసిన యంత్రాంగం శాసనసభలకు కూడా పూర్తిగా ఉపయోగపడుతుంది. ఫలితంగా శ్రమ, ఖర్చు తగ్గుతాయి.
- ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి ఆధ్వర్యంలో పని చేసే ఒక బృందం ఉంటుంది. లోక్‌సభ, శాసనసభలకు జరిగే ఎన్నికలకు వీరు ఒకే విధమైన విధులను నిర్వహిస్తారు. ఫలితంగా మానవ వనరులతో సహా రవాణా, వసతి, పోలింగ్ సామగ్రి నిల్వ, భద్రత, శిక్షణ, భత్యాలు, ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల వంటివి తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది.
- సాధారణంగా లోక్‌సభ, శాసనసభల కాలపరిమితి 5 సంవత్సరాలు. రాజ్యాంగంలోని నిబంధన 83(2) ప్రకారం ఒకవేళ ముందే రద్దు కాని సందర్భంలో ప్రజాప్రతినిధుల సభ దాని తొలి సమావేశం జరిగిన తేదీ నుంచి 5 సంవత్సరాలు కొనసాగాలి. 5 సంవత్సరాల కాలపరిమితి ముగిసిన తర్వాత ప్రజాప్రతినిధుల సభ రద్దవుతుంది. శాసనసభల కాలపరిమితికి సంబంధించి రాజ్యాంగ నిబంధన 85(2)(బి), 174(2)(బి) ప్రకారం కాలపరిమితికి ముందు కూడా రద్దు చేయవచ్చు. కానీ ఎమర్జెన్సీ ఉన్న సందర్భంలో తప్ప వాటి కాలపరిమితిని పొడిగించే అవకాశం లేదు.
- లోక్‌సభ, శాసనసభల కాలపరిమితి దాదాపు ఒకేసారి ముగిస్తే ఈ రెండింటికి ఒకేసారి ఎన్నికలను నిర్వహిస్తారు. ఒక చట్టసభ కాలపరిమితి ముగియడానికి ఆరు నెలల్లోపు ఎప్పుడైనా ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణను ప్రకటించడానికి ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 14, 15 నిబంధనలు ఎన్నికల సంఘానికి తగిన అధికారాన్నిచ్చాయి. ఎన్నికల ప్రక్రియను ప్రకటించిన తేదీ నుంచి ఓటింగ్ జరగడానికి ముందు కనీసం 25 రోజుల వ్యవధి ఉండటం చట్టరీత్యా తప్పనిసరి. అందువల్ల చట్టసభల కాలపరిమితి మూడు, నాలుగు నెలలకు దగ్గరగా ముగిసే అవకాశం ఉన్నప్పుడు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడం చట్టరీత్యా సాధ్యం. అందువల్ల లోక్‌సభకు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలంటే వాటి కాలపరిమితి దాదాపు ఒకే విధంగా ఉండాలి.
- జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని అంశాల్లో ఇబ్బందులు కూడా ఉన్నాయి. చట్టసభలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు రెండింతలు ఒకేసారి సమకూర్చుకోవడానికి ఖర్చు ఎక్కువవుతుంది. ప్రస్తుతం దేశంలో దాదాపు 10 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలున్నాయి. ఓటర్ల సంఖ్య పెరిగేకొద్దీ ఈ కేంద్రాల సంఖ్య పెరుగుతుంది. తదనుగుణంగా ఓటింగ్ యంత్రాల సంఖ్య కూడా పెరగాలి. పోలింగ్ సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తితే ఓటింగ్ యంత్రాలను పెద్ద సంఖ్యలో సమకూర్చడం కష్టమైన పని. ఎన్నికలు పూర్తయిన తర్వాత వీటిని భద్రపర్చడం కష్టం. అయితే వీటికి ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలు చూపగలిగితే జమిలి ఎన్నికల వల్ల ప్రయోజనాలున్నాయి.
- చట్టసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల రాజకీయ పార్టీలకు ఖర్చు తగ్గుతుంది. ఎన్నికల కోడ్ ప్రభావం ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే కనిపిస్తుంది. ఫలితంగా పాలనకు ఆటంకం కలగదు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఎలాంటి విఘాతం కలగదు. లోక్‌సభకు వరకు మాత్రమే ఎన్నికలు జరిగితే ఎన్నికల నియమావళి కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు వర్తిస్తుంది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించినప్పుడు ఓటర్లు కూడా ఎక్కువ ఆసక్తి చూపుతూ అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉంటుంది. తరచూ ఎన్నికలు జరుగుతూ ఉంటే ఓటర్లు ఎన్నికల పట్ల ఆసక్తిని చూపకపోవచ్చు. ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే దేశంలోని ఓటర్లు అత్యధికమంది ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవాలి. దీనికి జమిలి ఎన్నికలు ఒక సాధనంగా ఉపయోగపడవచ్చు.

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827



## Scholarships

**Scholarship Name :** Adani Gyan Jyoti Scholarship 2024-25
**Description:** Adani Group is offering this scholarship to first-year students who are domiciles of Andhra Pradesh, Rajasthan, Gujarat, Odisha, and Chhattisgarh and are pursuing courses related to JEE, NEET, CLAT, CA Foundation, and Economics, supporting their educational journey.
**Eligibility:**
• Open for candidates who are domiciles of Andhra Pradesh, Rajasthan, Gujarat, Odisha, and Chhattisgarh only.
• Only first-year students pursuing BA Economics, BSc Economics, BEc, B.E./B.Tech., Integrated 5-Year Dual-Degree M.Tech., MBBS, and LLB courses are eligible.
• Applicants must have passed their higher secondary/pre-university/ intermediate/CBSE/ISC or equivalent board exams after 2023.
• Admission must be based on the merit rank from state or national-level entrance exams.
• Family income must not exceed INR 4,50,000 per annum from all sources.
**Prizes & Rewards:** Up to INR 3,50,000 (tuition fee) annually.
**Last Date to Apply:** 07-10-2024
**Application mode:** Online applications only
**Short Url:** www.b4s.in/namasthe/AGSP5

**Scholarship Name :** Reliance Foundation Postgraduate Scholarships 2024-25
**Description:** The Reliance Foundation Postgraduate Scholarships aim to enable and propel India's future leaders who can think big, think green, and think digital for the benefit of society.
**Eligibility:**
• Students who are enrolled in the first-year full-time regular postgraduation programmes pursuing select future-ready courses from Engineering, Technology, Energy and Life-Sciences
• Must have secured 550 to 1,000 in the GATE examination
OR
• Must have scored 7.5 or above in their undergraduate CGPA (or % normalized to CGPA) [If students have not attempted GATE]
• Open for resident Indian citizens.
**Prizes & Rewards:** Up to INR 6,00,000 over the duration of the degree
**Last Date to Apply:** 06-10-2024
**Application mode:** Online applications only
**Short Url:** www.b4s.in/namasthe/RFS10